ఆంధ్రజ్యోతి
andhrajyothy.com ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.7। కనిష్ఠం 17.7
నిజామాబాద్
జిల్లా వార్తలు
3
సోమవారం 8 జనవరి 2024

ముత్యాల ముగ్గుల పోటీ విజేతలు వీరే..
నిజామాబాద్‌లో ప్రథమ బహుమతి పొందిన భవాని
ద్వితీయ బహుమతి పొందిన హీరా
తృతీయ బహుమతి పొందిన శరణ్య
బోధన్‌లో ప్రథమ బహుమతి పొందిన లత
ద్వితీయ బహుమతి పొందిన మేఘన
తృతీయ బహుమతి పొందిన అనురాధ


• నగరంలో మొదటి బహుమతి పొందిన ముగ్గు


• రెండో బహుమతి..


• మూడో బహుమతి..


• నగరంలో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

'ముగ్గు'లొలికే..


• ప్రథమ బహుమతి అందజేస్తున్న అదనపు కలెక్టర్


• ముగ్గులను పరిశీలిస్తున్న అతిథులు


• నగరంలో..

- జిల్లాలో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముగ్గుల పోటీలకు విశేష స్పందన
- నిజామాబాద్‌లో ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ హాజరు
- బోధన్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ
- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ముఖ్య అతిథులు
- ఆటపాటలతో ఉత్సాహంగా సాగిన ముత్యాల ముగ్గుల పోటీలు


• బోధన్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న అతిథులు


• బోధన్‌లో ప్రథమ బహుమతి విజేతకు నగదు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



నిజామాబాద్ అర్బన్/సుభాష్‌నగర్, జనవరి 7: 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహించిన కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు... పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన' వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగాయి. కెనరా బ్యాంక్, ఎఐఎంఎస్ ఇన్‌స్టిట్యూట్, స్వర్గసీమ సుకేతన ప్రధాన స్పాన్సర్‌లుగా వ్యవహరించగా, నిజామాబాద్ నగరంలో ఆకుల లలిత రాఘవేందర్ ఫౌండేషన్ స్పాన్సర్‌లుగా వ్యవహరించారు. పాత కలెక్టరేట్ మైదానం ముత్యాల ముగ్గులతో రంగుల హరివిల్లుగా మారింది. చుక్కల ముగ్గుకే ప్రాధాన్యం ఇవ్వడంతో మహిళలు సంక్రాంతి పర్వదినాన్ని సంప్రదాయాన్ని తెలియజేస్తూ చుక్కల ముగ్గులను వేశారు.

ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం..

కనుమరుగవుతున్న సంప్రదాయాన్ని కాపాడటం కోసం ఆంధ్రజ్యోతి దినపత్రిక ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి అన్నారు. ఆదివారం 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 ఏళ్ల క్రితం వరకు సంక్రాంతి వస్తుందనగా ప్రతి ఇంటి ముందర ముగ్గులతో అలంకరించేవారని, ప్రస్తుతం ముగ్గులు కరువయ్యాయన్నారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఏటా సంక్రాంతి పర్వదినాన్ని, విశిష్టతను గుర్తిస్తూ ముత్యాల ముగ్గు పోటీ నిర్వహించడం సంతోషకరవిషయమని అన్నారు. ఆకుల లలిత ఫౌండేషన్ తరఫున మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భక్తవత్సలం(ఢిల్లీ) మాట్లాడుతూ.. మహిళల్లో చైతన్యాన్ని నింపడానికి ఇలాంటి పోటీలు దోహదపడుతాయన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ఉమాబాల, సమత, ప్రణవిలు మాట్లాడుతూ.. సంక్రాంతి పర్వదినం అనగానే మహిళలకు గుర్తొచ్చేది ముగ్గులేనన్నారు. పండగ పర్వదినాన ఇంటి ముందు ముగ్గులతో ముస్తాబు చేయడం ప్రత్యేకంగా భావిస్తారని అన్నారు. ముగ్గులు వేయడం ఎంత కష్టమో జడ్జిమెంట్ ఇవ్వడం అంతకంటే కష్టంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 'ఆంధ్రజ్యోతి' నిజామాబాద్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్ నల్లా తిరుపతిరెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్, బ్యూరో ఇన్‌చార్జి సంపత్‌రావు, సర్క్యులేషన్ మేనేజర్ భాస్కర్, అడ్వర్టజ్ అసిస్టెంట్ మేనేజర్ రమేష్, సబ్ ఎడిటర్లు నర్సింగ్‌రావు, సుభాష్, స్టాఫ్ ఫొటోగ్రాఫర్ రతన్‌రెడ్డి, ఆర్‌సీ ఇన్‌చార్జి ఆంజనేయులు, నారాయణ, రవీందర్, లింగం, దశరథ్, శ్రీధర్, సుదర్శన్, గంగాధర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీకి విశేష స్పందన..

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి మహిళలు పాల్గొని ఉత్సాహంగా ముగ్గులు వేశారు. మొదటి స్థానం భవాని, రెండో స్థానం హీరా, మూడో స్థానం శరణ్య నిలిచారు. అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి మొదటి విజేతకు 6వేలు, జ్ఞాపిక, ద్వితీయ విజేతకు 4వేలు, జ్ఞాపిక, తృతీయ విజేతకు 3వేలు, జ్ఞాపిక అందజేశారు.


• రెండో బహుమతి


• మూడో బహుమతి


• బోధన్‌లో ద్వితీయ బహుమతి అందజేస్తున్న ముఖ్య అతిథులు


బోధన్ రూరల్: పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ఆయా గ్రామాల నుంచి యువతులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వివిధ రకాల ముగ్గులను వేస్తూ సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పారు. ఈ కార్యక్రమానికి బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్‌రెడ్డి, ప్రవళిక ఆదినారాయణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన చుక్కల ముగ్గుల పోటీలను వారు పరిశీలించారు. తాము సైతం ముగ్గులు వేసి మహిళలను ప్రోత్సహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్‌రెడ్డి మాట్లాడుతూ.. సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోకుండా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' యాజమాన్యం ప్రతియేటా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముగ్గుల పోటీలు చూస్తుంటే ముందుగానే సంక్రాంతి పండుగ వచ్చినట్లు ఉందని ఆమె పేర్కొన్నారు. పోటీలో లత, ప్రథమ బహుమతి, మేఘన ద్వితీయ బహుమతి, అనురాధ తృతీయ బహుమతులను గెలుపొందారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలకు తూము శివమ్మ ట్రస్టు, బోధన్ దీక్షిత్ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లు ప్రవళిక ఆదినారాయణ, ఎంపీఆర్ ఫౌండేషన్ తరఫున మేడపాటి శ్రీదేవి ప్రకాష్‌రెడ్డి, రుద్ర ఫౌండేషన్ అండ్ కన్‌స్ట్రక్షన్ వారు తమవంతు సహకారం అందించారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వెంకటేశ్వర స్టీల్ వ్యాపారి నర్సయ్య సేటు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలు సంధ్య, వాసవి, రమ, శివకుమారి, ఉపాధ్యాయులు అజయ్‌కుమార్, నాగేష్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.


• బోధన్‌లో ప్రథమ బహుమతి పొందిన ముగ్గు


లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న ఎంపీ అర్వింద్

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నిజామాబాద్ అర్బన్, జనవరి 7: కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ఎల్లమ్మగుట్ట ఎల్లమ్మ మందిరం వద్ద ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అందిస్తుందని వాటి గురించి ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమాయోజన, అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి బీమాయోజన, ఫసల్ బీమాయోజన లాంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు ఉచిత వైద్యం, ప్రధానమంత్రి ఆవాజ్ యోజన ద్వారా పేదలకు ఇండ్లు అందిస్తుందన్నారు. 2047 నాటికి భారత దేశాన్ని వికసిత్ భారత్‌గా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ మకరంద్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



నేడు పార్లమెంట్ స్థాయి కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతల సమీక్ష

- సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సమావేశం
- కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ సమావేశం
- పార్లమెంట్ ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ
- నియోజకవర్గాల నుంచి హాజరుకానున్న ఇన్‌చార్జిలు, నేతలు

నిజామాబాద్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి కాంగ్రెస్, బీఆర్‌ఎస్ సమావేశాలు సోమవారం హైదరాబాద్‌లో జరగనున్నాయి. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాలను నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ ఇన్‌చార్జిలతో కాంగ్రెస్ సమావేశం జరగనుంది. ఈ ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహం, పోటీచేసే అభ్యర్థులపై చర్చించనున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్‌ఎస్ సమావేశం జరుగనుంది. మార్చిలోపే ఎన్నికల షెడ్యూల్ రానుండటంతో రెండు పార్టీల నేతలు ముందస్తుగా పార్లమెంట్ పరిధిలోని పరిస్థితిని సమీక్షించేందుకు ఈ సమావేశాలను నిర్వహిస్తున్నారు. ముందస్తుగానే నియోజకవర్గ ఇన్‌చార్జిలు సీనియర్ నేతల ద్వారా పార్టీ పరిస్థితిని సమీక్షించి అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. శాసనసభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓటమిపాలు కావడం కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో రాజకీయ పరిస్థితులు సమీకరణాలు మారడంతో ప్రధాన పార్టీల నేతలు పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టారు.

నిజామాబాద్ పార్లమెంట్ పరిస్థితులను సమీక్షిం చేందుకు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సమావేశం జరగనుంది. హైదరాబాద్‌లోని మర్రి చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఈ సమావేశం మధ్యాహ్నం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజక వర్గాలకు చెందిన ఇన్‌చార్జిలు హాజరుకానున్నారు. బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి పి.సుదర్శన్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వినయ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, నర్సింగరావు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు హాజరు కానున్నారు. వీరితో పాటు పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, ఇతర నేతలు పాల్గొననున్నారు.

బీఆర్‌ఎస్ నేతలు కూడా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో తాజా పరిస్థితిని చర్చించేందుకు హైదరాబాద్‌లోని తెలంగాణ భవనల్‌లో నేడు సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈసమావేశానికి ఏడు నియోజకవర్గాల నుంచి ప్రజాప్రతినిధులను ఆహ్వానించారు. ఒక్కొక్క నియోజకవర్గం నుంచి 80 మంది హాజరు కావాలని కోరారు. పార్లమెంట్ పరిధిలో ఉన్న బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్‌కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్‌రెడ్డి, బిగాల గణేష్‌గుప్త, షకీల్ అమీర్‌లు హాజరుకానున్నారు. వీరితో పాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావుతో పాటు మున్సిపల్ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. శాసనసభ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలపై చర్చించడంతో పాటు పార్లమెంట్ ఎన్నికలపై అనుసరించాల్సిన వివరాలపై చర్చించనున్నారు. క్యాడర్‌కు దిశ నిర్దేశం చేయనున్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర



గోవింద్‌పేట్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

ఆర్మూర్‌రూరల్, జనవరి7: ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి అవాజ్ యోజన పథకం, ఉజ్వల గ్యాస్, ముద్ర లోన్, అయుష్మాన్ భారత్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండ మీది గంగాధర్, ఎంపీటీసీసభ్యుడు రాజ్‌కుమార్, సొసైటీ ఛైర్మన్ మహిపాల్, మండల కార్యాలయ సూపరిండెంట్ లక్ష్మీ, ఏపీవో ఉమ్మెడ సురేష్, ఏపీఎం గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

మెండోర: వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇప్పటి వరకు పొందని అర్హులకు వాటి ప్రయోజనాలు పొందేందుకు ప్రజల వద్దకే మోదీ గ్యారెంటీ వాహనం చేరుకుంటుంది. మోదీ గ్యారెంటీ వాహనం వద్ద అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రతీఒక్క లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం మండలంలో దూదిగాం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ ఈయాత్ర లక్ష్యాలు కేంద్ర ప్రభుత్వ పథకాల పొందడానికి అర్హులై ఉండి అప్పటి వరకు వాటి ప్రయోజనాలు పొందని ప్రజల వద్దకు మోదీ గ్యారెంటీ కారు చేరుకుంటుంది. ప్రతీ అర్హునికి వద్దకు వందశాతం కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిని సమకూర్చాలన్నది ఈ యాత్ర ప్రధాన లక్ష్యామని పేర్కొన్నారు. ఈ పథకాలకు సంబంధించిన సమాచార వ్యాప్తి వాటి గురించి అవగాహన కల్పించడం లబ్ధిదారుల వ్యక్తిగత అనుభవాన్ని తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ లక్ష్మీ, అడిషనల్ ఇఆర్‌వో మధుసూన్, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం విక్రంరెడ్డి, బీజేపీ నాయకులు నిమ్మల శ్రీనివాస్, కోమన్‌పల్లి నడ్పన్న, మార ముత్యంరెడ్డి అల్లూరి ముత్యంరెడ్డి, రాకేష్, మహిపాల్‌రెడ్డి, సంగీత, డ్వాక్రా మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

సేవ చేయడంతోనే ఆనందం

● లయన్స్ క్లబ్ ఇంటర్నెషనల్ డైరెక్టర్ బాబురావు

డిచ్‌పల్లి,జనవరి 7: జీవితంలో ఇతరులకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరొకటి లేదని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు పేర్కొన్నారు. ఆదివారం నిజామాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన లయన్స్ క్లబ్ సభ్యుల సమావేశం డిచ్‌పల్లి మండలంలోని బర్దిపూర్ శివారులోని అమృతగార్డెన్‌లో జరిగింది.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ .. ప్రతీ ఒక్కరూ సమయపాలన అలవర్చుకోవాలని ఉద్బోధించారు. లయన్స్ క్లబ్‌లు చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా లయన్స్‌క్లబ్ రిజియన్ ఛైర్మన్ శంకర్ పురస్కారాలు ప్రదానం చేశారు. ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ..సేవా కార్యక్రమాలతో ఆత్మసంతృప్తి కలగలేదని ప్రపంచవ్యాప్తంగా లయన్స్‌క్లబ్‌లు నిస్వార్థంగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రిజియన్ ఛైర్మన్ మేడికొండ శంకర్, కార్యదర్శి ద్వారక దాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోటగిరి,జనవరి7: దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ పేర్కొన్నారు. కోటగిరి మండలంలోని సుద్దులం, కొత్తపల్లి గ్రామాలలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సాబ్ కా సాత్ సాబ్‌కా వికాస్ నినాదంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నవభారత నిర్మాణంలో అమృత కాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఔన్నత్యంపై ప్రధాని సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మారుతి, ఎస్‌బీఐ మేనేజర్ శివకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మణి, ఆర్‌ఐ సయ్యద్ హుస్సేన్, సర్పంచ్‌లు సాయిలు, భారతి, పంచాయతీ కార్యదర్శులు కవిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నిజాంపూర్, తుంగినిలలో గ్రామసభలు

నవీపేట,జనవరి7: మండలంలోని నిజాంపూర్, తుంగినిలలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామసభలు నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీవో రామకృష్ణ, తుంగిని సర్పంచ్ విజయ, ఆర్‌ఐ మోహన్, మెడికల్ ఆఫీసర్ స్వాతి యాదవ్, ఏపీఎం భూమేష్ గౌడ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ లక్ష్మి, ఏఈవో వసంత్, రమేష్, జనార్ధన్, తదితరులున్నారు.

ఘనంగా మల్లన్నస్వామి జాతర

ఆర్మూర్‌రూరల్, జనవరి7: ఆలూర్ మండల కేంద్రంలో ఆదివారం మల్లన్నస్వామి (కండే రాయుడు) రెండో జాతర ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో బోనాలతో తరలివచ్చి పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మల్లన్నస్వామి ఆలయం చుట్టు రథం (షిడే) 19సార్లు ప్రదక్షిణ చేయించారు. రథాన్ని లాగడంలో భక్తులు, గ్రామస్థులు పోటీపడి ఉత్సాహం చూపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు నలిమెల మోహన్, సర్పంచ్ కల్లెం మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మజి శ్రీనివాస్, ఎంపీటీసీ ,వీడీసీసభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సాయి పారాయణం

ముప్కాల్, జనవరి7: ముప్కాల్ మండలంలోని పడిలేచిన మర్రిచెట్టు దేవస్థానం వద్ద శివసాయి మందిరంలో ఆదివారం నాల్గవ రోజు సప్తహ పారాయణం కొనసాగుతుంది.అవధూతనంద సరస్వతిస్వామి దివ్యశీస్సులతో ప్రారంభమైన పారాయణం 108జంటలతో కొనసాగుతోంది. ఉదయం, సాయంత్రం సాయిభజనలు, కీర్తనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు

భర్త ఇంటి ముందు భార్య ఆందోళన

ఆర్మూర్‌రూరల్, జనవరి7: ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ గ్రామంలో వివాహిత తన ఇద్దరు పిల్లలతో ఆదివారం భర్త ఇంటి ముందు ఆందోళన చేసింది. ఇద్దరు పిల్లలు ఉండగా మరో వివాహం చేసుకున్న భర్తపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని భర్త ఇంటి ముందు ఇద్దరు పిల్లలతో బైఠాయించింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఫత్తేపూర్ గ్రామానికి చెందిన గంగాధర్‌కు బాల్కొండకు చెందిన కావ్యతో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. ఇలా ఉండగా గత కొంత కాలంగా ఇద్దరి మధ్య గొడవలు జరిగి కావ్య తన తల్లిగారి ఇంటి వద్ద ఉంటోంది. భార్య భర్తకు గొడవకు సంబంధించిన కేసు కోర్టులో ఉండగా భర్త గంగాధర్ ఇటీవల మరో వివాహం చేసుకున్నాడు. ఈ విషయం తెలిసిన కావ్య భర్త గంగాధర్ ఇంటి ఎదుట తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆందోళన చేసింది. భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా మరో వివాహం చేసుకున్న గంగాధర్‌పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది.

చెరువులో పడి మహిళ మృతి

ఎడపల్లి, జనవరి 7: మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామ చెరువులోపడి మహిళ మృతి చెందినట్లు ఎడపల్లి ఎస్సై విక్రమ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాదరి నర్సవ్వ (47) అనే మహిళ గత 3 సంవత్సరాల క్రితం తన భర్త చనిపోవడంతో మనస్తాపానికి గురై బాధపడతూ ఉండేదని, తన కుమారుడు కూడా గత సంవత్సరం బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లడంతో ఇంకా మనస్తాపానికి గురై ఆదివారం ఉదయం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మృతురాలి కూతురు బోయి సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ముప్కాల్, జనవరి7: మండల కేంద్రంలోని జోగు చిన్న నర్సయ్య, నడ్పి నడ్పమ్మ, జోగు భూదేవి ఇటీవల అనారోగ్యంతో అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబసభ్యులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌కుమార్ పరామర్శించారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యంరెడ్డి, ప్రవీన్, విజయ్, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయోధ్య రాములోరి అక్షింతల శోభాయాత్ర


అయోధ్య అక్షింతలను ఎంపీ అర్వింద్‌కు అందజేస్తున్న హిందూ సంఘాల ప్రతినిధులు


కళ్యాపూర్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు


శ్రీరాముని అక్షింతలు గ్రామ కమిటీకి అందజేస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, జనవరి 7:అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్య రామయ్య అక్షింతలను ఆదివారం పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్‌కు హిందూ సంఘాల ప్రతినిధులు కలిసి అందజేశారు. రామమందిర నిర్మాణం ఒక కల అని ప్రారంభోత్సవంలో పాల్గొననుండటం అదృష్టంగా భావిస్తున్నానని అర్వింద్ అన్నారు.

రెంజల్: మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో ఆదివారం అయోధ్య రామయ్య పూజిత అక్షింతలను గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో మహిళలు మంగళహారతులతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ నెల 22న అయోధ్యలో రాములోరి గుడి ప్రారంభానికి గ్రామంలోని ప్రతీ ఇంటికి రాముల వారి అక్షింతలు అందించాలన్న సంకల్పంతో ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. గ్రామంలోని చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలందరు ఆలయం వద్దకు చేరుకుని అక్షింతలకు ప్రత్యేక పూజలు చేసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేశారు.రాముల వారి చిత్రపటంతో అక్షింతలను ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశం నిరంజని సాయిలు,ఉపసర్పంచ్, మోహన్, మురళీ, నవీన్, జీవన్, తదితరులున్నారు.

ధర్పల్లి:మండల కేంద్రంలో ఆదివారం అయోధ్య రామాలయ తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అక్షింతలను గ్రామ అభివృద్ధి కమిటీకి అందజేశారు. సోమవారం ఉదయం 6గంటల నుంచి ప్రతి ఇంటికి శ్రీరాముని అక్షింతలు చేరుతాయని ఈ సందర్భంగా నిర్వహకులు తెలిపారు. పవిత్రమైన రామాలయ అక్షింతలను ప్రతి హిందు కుటుంబం మం గళహారతులతో స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ అర్గుల్ రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ లక్పతి, నారాయణ, నరేష్, రాము, గంగాధర్‌గౌడ్, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంలోని జంగంగల్లీ కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరామ జన్మభూమి అయోధ్య పూజిత అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జంగంగల్లి కాలనీ వాసులు శక్కర్‌నగర్‌లోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామ నామస్మరణతో అక్షింతలను కాలనీలలోకి తీసుకెల్లి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మంగళహారతులతో, భక్తి శ్రద్ధలతో ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జంగం గల్లి కాలనీ వాసులు పురాణే అజయ్‌కుమార్,సంజీవ్‌కుమార్ యాదవ్‌రావు, తదితరులు ఉన్నారు.


రామడుగులో సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు బిక్షపతి

రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

సిరికొండ జనవరి 7: రైతులకు పంట సహాయం కోసం ప్రభుత్వం విడుదల చేస్తానన్నా రైతు భరోసా పథకంలో నిధులను విడుదల చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిక్షపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం సిరికొండ మండలంలోని రామడుగు గ్రామంలో ఆదివారం జరిగింది . ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యకర్యదర్శులు బిక్షపతి, భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి బిక్షపతి మాట్లాడుతూ జిల్లాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం పోరాడాలని సూచించారు. రైతుల పక్షాన మన సంఘం ముందుండి పోరాడాలని ఆయన కోరారు. రైతులకు పంట సహాయం కింది చేస్తానన్నా రైతు భరోసా పథకంలో నిధులు విడుదల చేయడంతో పాటు క్వింటాలు ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలని బిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. ఇంటి నిర్మాణానికి స్థలమున్న వారికి రూ.ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి,దుడ్డు గంగాధర్,దత్తాద్రి,ఊశన్న,నారాయణరెడ్డి, సంతోష్,దుర్గన్న,శంకర్,సురేష్,రాజ్‌కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధులగుట్టపై ధ్యాన ఆత్మజ్ఞానం

ఆర్మూర్‌టౌన్ జనవరి7: ఆర్మూర్‌లోని నవనథ సిద్దులగుట్టపై సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రం ఆధ్వర్యంలో ఆనంద ఆదివారం ధ్యాన ఆత్మజ్ఞాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన ఆత్మజ్ఞానాన్ని పిరమిడ్ ధ్యాన మందిరాలు గొప్ప శక్తి క్షేత్రాలని సిద్దులగుట్టపై ఉన్న పిరమిడ్‌లో ధ్యానం చేసి జ్ఞానం పొందాలని, ప్రతీఒక్కరు ప్రతీరోజు ధ్యానం చేస్తూ శాఖహారం భూజిస్తూ ఆనందం పొందాలని శ్రీశ్రీశ్రీ హరిచార నారాయణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పిరమిడ్ సేవదళ్ అధ్యక్షుడు భూపతి రాజు, పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షుడు సాయికృష్ణరెడ్డి, తిరుమల గంగారాంరెడ్డి, నల్ల గంగారెడ్డి, కునింటి శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, నారాయణ, రాజారాం, సంతోష్‌కుమార్, అమృత్‌రావు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపుల ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం


సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్

బోధన్ రూరల్, జనవరి 7 : మున్నూరు కాపుల ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ మున్నూరు కాపు సంఘంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు తమ కులం అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఎవరూ ఏ పార్టీలో ఉన్నప్పటికీ మున్నూరు కాపు సంఘం ప్రతినిధిగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. ఐకమత్యంతోనే కుల సంఘం అభివృద్ధి బాటలో పయణిస్తుందన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి మున్నూరు కాపులో పేద కుటుంబాలను ఆదుకునేందుకు ప్రణాళికను రూపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు. బేషజాలకు వెళ్లకుండా మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలని, అప్పుడే సమాజంలో మున్నూరు కాపులకు మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు బీర్యార్ బుజ్జి, కార్యదర్శి మాసుల శ్రీను, ఉపాధ్యక్షులు సాయిలు, గంగాధర్, ఎంఎల్ బాబు, యువజన అధ్యక్షులు ఏశాల రవి, ఎర్రం సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సంజీవ్, ఎడపల్లి ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు కంజర్ వినాయక రాజు, నవీన్, అజయ్, నర్సింగ్ తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.


ప్రహారీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న వైస్ ఎంపీపీ యోగేష్

ప్రహారీ నిర్మాణానికి భూమిపూజ

రెంజల్,జనవరి7: మండలంలోని నీలా గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా రూ.8లక్షలతో గ్రామంలోని పెద్దమ్మతల్లి ఆలయ ప్రహారీ నిర్మాణానికి రూ.4లక్షలు, యాదవ సంఘం ప్రహారీ నిర్మాణానికి రూ.4లక్షలతో ఆదివారం ప్రహరీ నిర్మాణం కోసం వైస్ ఎంపీపీ యోగేష్ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ధర్మపురి అర్వింద్ సహకారంతో గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయానికి రూ.4లక్షలు, యాదవ సంఘానికి రూ.4లక్షలతో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఇప్పటి వరకు రూ.1.23కోట్లలతో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగుతోందన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగభూషణ్, సాయిలు, నీరడి గంగాధర్, లక్ష్మణ్, రాములు, భూమన్న, న్నారు.

కొనసాగుతున్న కబడ్డీ శిక్షణ శిబిరం


బుస్సాపూర్‌లో కబడ్డీ శిక్షణ పొందుతున్న క్రీడాకారులు

మెండోర, జనవరి7: మండలంలో బుస్సాపూర్ గ్రామంలో అండర్-20బాలబాలికల కబడ్డీ శిక్షణ శిబిరం కొనసాగుతుందని జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారుడు కబడ్డీ గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కబడీడ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్టుకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. సిద్దిపేట్ జిల్లా గజ్వేల్‌లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారు. క్రీడాకారులకు కబడ్డీ గంగాధర్ సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో పీడీ.రాజ్‌కుమార్, ఏలేటి శ్రీనివాస్, మార ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టెట్ అర్హతతో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలి

నిజామాబాద్ అర్బన్, జనవరి 7: ఉపాధ్యాయ పదోన్నతులకు టెట్ పాసై ఉండాలనే నిబంధనలను తొలగించి వెంటనే పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్ అన్నారు. ఆదివారం నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీఈఆర్టీలో డిప్యూటేషన్‌పై ఉన్న ఉపాధ్యాయులందరిని పాఠశాలలకు రిలీవ్ చేయాలని డిప్యూటేషన్ల పేరుతో ఇతర జిల్లాల్లో ఉన్నవారిని సైతం రిలీవ్ చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బాలయ్య, ప్రధాన కార్యదర్శి రాజన్న, గంగారాం, రాజేష్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ


నవీపేటలోదరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవీపేట,జనవరి7: గత నెల 28నుండి ఈ నెల 6వరకు కొనసాగిన ప్రజా పాలనకు సంబంధించిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ఆదివారం కొనసాగింది. మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, మండల పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో 25మంది కంప్యూటర్ ఆపరేటర్లు దరఖాస్తులను ఆన్‌లైన్ చేసే ప్రక్రియ నిర్వహిస్తున్నారు. దరఖాస్తుల ఆన్‌లైన్‌ను ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ పరిశీలించారు. ఈ నెల 17వరకు ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

పేదకుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ


బాధితులకు సరుకులను పంపిణీ చేస్తున్న బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ ప్రిన్సిపాల్

జక్రాన్‌పల్లి,జనవరి7: మండలంలోని బ్రహ్మణ్‌పల్లి గ్రామానికి చెం దిన మొగ్గల సాయన్న ప్రమాదవశాత్తు మరణించగా ఆదివారం ఆ కుటుంబసభ్యులకు బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ యాజమాన్యం ఆర్థిక సహయం ముందుకు వచ్చింది. ఇటీవల మొగ్గలసాయన్న ప్రమాదవశాత్తు మరణించిన ఈ పాఠశాలలో చదువుకుంటున్న మృతుని కుమారుడు జశ్వంత్‌కుటుంబసభ్యులకు నాలుగైదు నెలలకు సరిపోయే నిత్యవసర సరుకులను ప్రిన్సిపాల్ ఎస్.రవికాంత్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లత దేవరాజ్, ఉపసర్పంచ్ సుప్రియ, బ్రిలియంట్ గ్రామర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయరహదారిపై ప్రమాద ఘంటికలు

● ఒకచోట మిషన్ భగీరథ మేన్‌పైప్‌లైన్ పైకప్పులేని వాల్వుగుంత ● మరోచోట ఫిల్టర్‌వాటర్ వాల్వుగుంత ● ఇబ్బందుల్లో వాహనదారులు


కమ్మర్‌పల్లిలో పైకప్పులేక మిషన్ భగీరథ వాల్వు గుంత


రాజీవ్‌గాంధీ విగ్రహ సమీపంలోని ఫిల్టర్ వాటర్ గుంత

కమ్మర్‌పల్లి, జనవరి 7: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని జాతీయరహదారిపై ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రహదారికి అతిసమీపంలో ఒకచోట మిషన్ భగీరథ మేన్ పైప్‌లైన్ పైకప్పులేని వాల్వుగుంత, మరోచోట గతంలో ఏర్పాటు చేసిన ఫిల్టర్‌వాటర్ వాల్వుగుంత ప్రమాదభరితంగా మారాయి. చౌట్‌పల్లి చౌరస్తాకు సమీపంలో జాతీయరహదారికి అతిచేరువలో మిషన్ భగీరథ వాటర్ వాల్వుగుంత ఉంది దానికి పైకప్పులేకపోగా రహదారికి ఆనుకుని ఉండడంతో అటుగావెళ్లే వాహనాదారులు ఆదమరిస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా రాజీవ్‌గాంధీ విగ్రహం సమీపంలో గతంలో ఫిల్టర్ వాటర్ పైప్‌లైన్ వాల్వుకోసం ఏర్పాటు చేసిన సిమెంట్ గుంత పైకప్పులేకుండా ఉంది. ఇటీవలే రహదారికి మధ్యలో డివైడర్ ఏర్పాటు జరిగింది. దీంతో ఓ గుంత కాస్త రహదారికి సమీపంగా రావడంతో ప్రమాదభరితంగా మారింది. డివైడర్ల ఏర్పాటు సమయంలో వృధాగాపడిఉన్న ఫిల్టర్ వాటర్ గుంతలను పూడ్చివేయించిన అధికారులు ఈ గుంతను మాత్రం పటించుకోలేదు పనికిరాని గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నా పట్టించుకోవడంలేదన్న ఆరోపనలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తూ ప్రమాదభరితంగా మారిన గుంతను పూడ్చాలని మిషిన్‌భగీరథ గుంతపై పైకప్పు ఏర్పాటు చేయించాలని స్థానికులు వాహనాదారులు కోరుతున్నారు.

ఇలపై ఇంద్రధనస్సు


పోటీలో పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకుంటున్న మహిళలు


వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన యువతులు


పోటీల ఫలితాల కోసం ఎదురుచూస్తూ..


చుక్కల ముగ్గు వేస్తున్న యువతి

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు.. పవర్డ్‌బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన' వారి ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ సంక్రాంతి సంబురాల ముత్యాల ముగ్గు పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి యువతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. జిల్లాకేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం మహిళల ముత్యాల ముగ్గులతో రంగుల హరివిల్లుగా మారింది. అలాగే బోధన్ పట్టణంలో నిర్వహించిన ముత్యాలముగ్గు పోటీలకు విశేష స్పందన లభించింది. పోటీల్లో పాల్గొనేందుకు యువతులు, మహిళలు భారీగా తరలివచ్చారు.




నిజామాబాద్‌లో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న యువతులు, మహిళలు


నిజామాబాద్‌లో రెండో బహుమతి అందుకుంటున్న విజేత


నిజామాబాద్‌లో మూడో బహుమతి అందుకుంటున్న విజేత


నిజామాబాద్‌లో.. రెండో బహుమతికి ఎంపికైన ముగ్గు



నిజామాబాద్‌లో.. మూడో బహుమతికి ఎంపికైన ముగ్గు

మహనీయులను స్మరించుకోవడం మన బాధ్యత

● రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి


మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్, జనవరి 7: సమాజాభివృద్ధికి మహనీయులు ఎంతో కృషి చేశారని, అటువంటి మహనీయులను స్మరించుకోవడం మన బాధ్యత అని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం రూరల్ మండలం జలాల్‌పూర్ గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రా మంలో ఏర్పాటుచేసిన జ్యోతిరావు ఫూలే, కాన్షీరాం విగ్రహాలను దళిత సంఘాలతో కలసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడుగు, బలహీన, వెనకబడినవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు పరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు జేబీరాజు, సూర్యప్రకాష్, గంగాధర్, ఎం.ఎ.మాలిక్, కాంగ్రెస్ నేతలు గడీల శ్రీరాములు, గొడ్డల్ల శ్రీనివాస్, కౌలాస్ మోహన్, మూత జనార్ధన్, పూర్ణచందర్ రాజు, రాంరెడ్డి, రవీందర్ రెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి: గీత కార్మికులకు అండగా ఉంటామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా గౌడ కులస్థులు గీతకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గీతకార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తమవంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విడతల వారీగా అన్నిసమస్యల ను పరిష్కరిస్తామన్నారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, గాదారి మనోహర్‌రెడ్డి, చెలిమెల శ్రీనివాస్, బొర్రన్న, మండల గౌడ సంఘం అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, నిమ్మల గంగాధర్‌గౌడ్, లాలాగౌడ్ శ్రీనివాస్, లింబాగౌడ్, జలేందర్, తదితరులు పాల్గొన్నారు.

● టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన భూపతిరెడ్డి

నిజామాబాద్‌అర్బన్: టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్, ఉపాధ్యక్షులు చందర్, అరవింద్, కార్యదర్శి మల్లేశం, గంగాప్రసాద్, లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ క్రీడాకారిణ్ని అభినందించిన ఎంపీ

మెండోర, జనవరి7: జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారిణి అతిథి ఇటీవల పంజాబ్‌లో సీనియర్స్ ఉమెన్స్ జాతీయ క్రీడల టోర్నమెంట్ పాల్గొని వచ్చిన సందర్భంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ జాతీయ క్రీడా కారిణిని సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ క్రీడాకారిణి సన్మానించి ఉన్నత స్థానానికి ఎదగాలని దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నిజామాబాద జిల్లా అధికార ప్రతినిధి బుస్సాపూర్ శంకర్, బీజేపీ జిల్లా కిసాన్‌మోర్చ అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపా ధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, బుస్సాపూర్ ఎంపీటీసీ నడ్పన్న, బీజేపీ మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు కిషన్, తదితరులు పాల్గొన్నారు.


జాతీయస్థాయి కబడ్డీ క్రీడాకారిణి అతిథిని అభినందిస్తున్న ఎంపీ

అంతర్రాష్ట్ర మట్కా నిర్వాహకుడి అరెస్టు

ఖిల్లా, జనవరి 7: తెలంగాణ, మహారాష్ట్రాలలో పెద్ద ఎత్తున మట్కా నిర్వహిస్తున్న మహ్మద్ జామీర్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత ఐదు సంవత్సరాలుగా తన బూకీల ద్వారా అనేక మంది అమాయక ప్రజలను మట్కా వ్యాపారంలోకి లాగి మోసం చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఆదివారం మట్కా నిర్వాహకుడు జమీర్‌ను అరెస్టు చేసి వివరాలను వెల్లడించారు. నిందితుడు మహారాష్ట్రలోని నాందేడ్, ధర్మాబాద్, వర్ధా, అకోలా, బిలోలి, అమరావతి లాంటి అనేక ప్రాంతాల్లో మట్కా నిర్వాహకులతో తనకున్నటువంటి సంబంధాల ద్వారా మట్కాలో ప్రతిరోజు విజేతలుగా రాబోయే నెంబర్లను తీసుకొని వాటిపై తన ఏజెంట్లు, బూకీల ద్వారా భారీ ఎత్తున బెట్టింగ్ చేసి కోట్ల రూపాయల లావాదేవీలు జరిపినట్లుగా పోలీసుల విచారణలో తేలినట్లు తెలిపారు. నిందితుడు జమీర్ యొక్క ముఖ్య అనుచరుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. అంతేకాకుండా జమీర్ కూడబెట్టిన ఆస్తులపై లోతైన విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ప్రజలు మట్కా ఏజెంట్లను నమ్మి మోస పోవద్దని మట్కా ఆడిన, నిర్వహించిన, బూకీలుగా వ్యవహరించిన చట్టరీత్యా తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిందితుడు జమీర్‌ను అరెస్టు చేసి భారీ ఎత్తున జరిగే మట్కా వ్యాపారానికి అడ్డుకట్ట వేసిన టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్‌రాజు, నిజామాబాద్ ఏసీపీ కిరణ్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ సీఐలు అజయ్‌బాబు, అంజయ్య, నార్త్ రూరల్ సీఐలు సతీష్, ఐదో పట్టణ ఎస్సై అప్పారావు, సిబ్బంది రాములు, అనిల్, సుధాకర్, లక్ష్మన్న, రాంచందర్, అజయ్‌లను కమిషనర్ అభినందించారు.


వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

మల్కాపూర్ హత్యకేసు నిందితురాలు భార్యే

● అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే హత్య



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ కిరణ్‌కుమార్

ఖిల్లా, జనవరి 7: మల్లారం గండి అటవీ ప్రాంతంలో ఇటీవల జరిగిన వ్యక్తి హత్య కేసును పోలీసులు చేధించారు. మృతుడు ఇంద్రాపూర్‌కు చెందిన గరుడాకర్ సయాజి భార్యనే ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా పోలీసులు తేల్చారు. కేసుకు సంబంధించిన వివరాలను ఆదివారం ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ కిరణ్‌కుమార్ విలేకరులకు వివరించారు. తమ అక్రమ సంబంధానికి భర్త సయాజి అడ్డు వస్తున్నాడని కట్టుకున్న భార్యనే భర్తను హత్యకు ప్లాన్ చేసింది. తన భర్తను బావ రాము జింజోర్‌తో కలిసి ఈనెల 3వ తేదీన పార్టీ చేసుకునేందుకు పురిగొలిపింది. దాంతో వారిద్దరు మద్యం తీసుకొని రూరల్ మండలం మల్లారంలోని గండి ప్రాంతంలో విందు ఏర్పాటు చేసుకున్నారు. మద్యం సేవించిన మత్తులో గరుడాకర్ సయాజిని రాము జింజోర్ గొంతుకోసి హత్య చేసి పరారయ్యాడు. మరుసటి రోజు మల్కాపూర్ వాసులు హత్య వార్తను పోలీసులకు తెలిపారు. దాంతో రూరల్ సీఐ వెంకటనారాయణ, ఎస్‌హెచ్‌వో మహేష్ ఘటన స్థలానికి వచ్చి పోలీసు జాగిలాలు, డాగ్‌స్క్వాడ్‌తో పరిశీలించారు. మృతుడి చేతిపై ఆయన కుమార్తె గాయత్రీ పేరు పచ్చబొట్టుతో ఉండటంతో కేసును సులువుగా చేధించారు. మృతుడు తన భార్య అశ్విని అనుమానంతో నిత్యం మాటలతో వేధిస్తూ శారీరకంగా వేధింపులకు గురి చేసేవాడని ఆయన వేధింపులు తట్టుకోలేక భార్య అశ్విని బావ రాము జింజోర్ తో కలిసి పథకం ప్రకారం హత్య చేసినట్లు నింధితులు ఒప్పుకున్నారని తెలిపారు. నిందితులు ఉపయోగించిన చాకు, సెల్‌ఫోన్‌లు, బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం నిందితులు అశ్విని, రాము జింజోర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఏసీపీ కిరణ్‌కుమార్ తెలిపారు.

గురుకులాల్లో చేరే విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

సిరికొండ జనవరి 7 : మహాత్మా జ్యోతిబా పూలే బీ.సీ గురుకుల పాఠశాలల్లోని 6,7,8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 15 వరకు దరఖాస్తులు చేసుకోవాలని గురుకుల విద్యార్థుల తల్లిదండ్రుల అసోసియేషన్ అధ్యక్షుడు నక్క రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాల్లోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలల్లోని 6,7,8 తరగతుల్లో చేరాలనుకునే విద్యార్థులు 2024-25 సంవత్సరానికి గాను ప్రవేశ ప్రకటనను ప్రభుత్వం విడుదల చేసిందని రాజేందర్ పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుచున్న బాల బాలికలు ఐదో తరగతిలో చేరాలనుకునే వారు జనవరి 8 నుంచి ఫిబ్రవరి 15 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవాలని రాజేందర్ ప్రకటనలో తెలిపారు.

9న ఉపాధి కల్పన కార్యాలయంలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

నిజామాబాద్ అర్బన్, జనవరి 7: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ ప్రభుత్వ కార్మిక ఉపాధి శిక్షణ మరియు కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ఇజ్రాయిల్‌లో విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి ఈ నెల 9న ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయిల్‌లో నిర్మాణ కార్మికులు, షట్టరింగ్, ప్లాస్టరింగ్, ఐరన్ బెండింగ్‌లకు పెద్ద డిమాండ్ ఉన్నందున మంచి వేతనంతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని కావున ఈ ఉద్యోగాలు పొందేందుకు 10వ తరగతి ఉత్తీర్ణులై మూడు సంవత్సరాల అనుభవం, 21 నుంచి 45 మధ్య వయస్సు కలిగిన వారు ఈనెల 9న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్ శివాజీనగర్‌లో నిర్వహించే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌కు హాజరుకావాలన్నారు.ఇతర వివరాలకు 8247838789, 9849639539 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఘనంగా మల్లన్న పండుగ

ఎడపల్లి, జనవరి 7: రాణాకలాన్ గ్రామంలో గల మల్లన్న గుడిలో ఆదివారం గొల్ల, కురుమలు మల్లన్న పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లన్నకు తీపి నైవేద్యాలు పెట్టి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.140	రూ.200	రూ. 240
వెన్‌కాబ్(కిలో)	: రూ.145	రూ.205	రూ. 245

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.63,900	రూ.58,900	రూ.760

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : సలార్
(11.00, 2.35, 6.10, 9.45)
స్క్రీన్-2 : సలార్ (హిందీ)
(11.05, 6.40, 10.15)
: ఆనిమల్ (హిందీ) 2.40)
స్క్రీన్-3 : దంకీ (హిందీ) (12.40, 7.15)
: హాయ్ నాన్న (4.00, 10.35)
స్క్రీన్-4 : డెవిల్ (12.50, 10.10)
: ఓలె ఆలె (మరాఠి) (4.00, 7.05)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-2 : డెవిల్ (10.45, 4.35)
: హాయ్ నాన్న (1.35)
: సలార్ (7.30, 10.40)
స్క్రీన్-3: సలార్ (1.25, 4.35)
: డెవిల్ (7.45, 10.40)



దేవి : డెవిల్
(11.15, 6.15, 2.15, 9.15)
లలితమహల్ : హాయ్ నాన్న
(11.00, 2.15, 6.00, 9.45)
నటరాజ్ : సలార్ (హిందీ)
(11.00, 2.15, 6.00, 9.45)
విజయ్ : సలార్
(11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్